Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.117
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

# పీడనపై పెల్లుబికిన సత్యాగ్రహం “నిషిధ”

డా॥ స్వర్ణలత గొట్టిముక్కల


9951095636

వివిధ సాహిత్య ప్రక్రియలను తనదైన శైలిలో స్పృశించి విమర్శకుల చేత ఔననిపించుకున్న రచయిత్రి నల్లూరి రుక్మిణి. వ్యక్తిగతంగా ఆమె నిరాడంబరులు. కచ్చితమైన వాక్పటిమ కలవారు. ఆమె వెలువరించిన అన్ని రచనల్లోనూ ఆమె వ్యక్తిత్వం ప్రతిఫలిస్తుంది. సామాజిక దృష్టి, సామాజిక బాధ్యత కలిగి ఉండడం ఆమెను పదుగురిలో ప్రత్యేకంగా నిలబెట్టే అంశాలు. విప్లవ రచయితల సంఘం సభ్యురాలిగా క్రియాశీలకంగా వ్యవహరిస్తుండడం చేత, న్యాయవాద వృత్తిలో ఉండడం చేత కూడా ఆమె భాషకు మరింత పదును, శక్తి చేకూరాయి. మార్క్సిజం, స్త్రీవాదం, దళితవాదం మొదలైన సామాజిక, సాహిత్య ధోరణుల పట్ల బలమైన సొంత అభిప్రాయాలు, నిశితమైన అవగాహన ఉన్నట్లు ఆమె రచనలు స్పష్టం చేస్తాయి.

నిషిధ నవలలోని విషయం ప్రత్యేకమైనది. మరింత లోతైనది. సుదీర్ఘ నాగరిక మానవ చరిత్రకు చెరగని మచ్చగా మగిలిన చరిత్రను, ఇంకా చెప్పాలంటే నడుస్తున్న చరిత్రను నిష్పక్షపాతంగా అక్షరబద్ధం చేస్తూ అగ్రవర్ణ ఆధిపత్యాన్నీ, అహంకారాన్నీ, అభిజాత్యాన్నీ, పీడిత దళితుల వేదనామయజీవితాల్ని, ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకునే క్రమంలో తలెత్తిన ధిక్కార స్వరాల్ని, అందుకు చెల్లించిన మూల్యాన్ని రచయిత్రి సరళమైన భాషలో వాస్తవిక కధనంతో పాఠకుల ముందుంచారు.

ప్రధాన కుల సమస్యతోపాటు సమాజంలోని అరాచకానికి దారితీస్తున్న, శతాబ్దాల తరబడి చాపక్రింద నీరులా పాకుతూ పీడితుల సమస్యలను మరింతగా ఎగదోస్తున్న పలుకారణాలను స్పృశించడం చేత ఈ నవలలో విషయ పరిధి చాలా విస్తృతమైనదని చెప్పవచ్చు.

స్వయంగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న రచయిత్రి న్యాయవ్యవస్థలోని అవాంఛనీయ కులతత్వాన్ని బట్టబయలు చేసి అత్యంత సాహసంతో పీడితుల పక్షాన నిలబడతారు. దళితేతరురాలైనప్పటికీ నల్లూరి రుక్మిణి ఈ నవలలో దళితుల ఆక్రోశానికి కదలిపోయి వారికి సహానుభూతి ప్రకటించడం సమాజంలోని దౌర్జన్యాలను ఎండగట్టడం రచయిత ప్రత్యేకతను అరుదైన సామాజిక స్పృహను చాటుతుంది. సున్నితమైన జటిలమైన కులసమస్యను నవల మొదటి నుండి, చివరిదాకా ఎక్కడా పట్టు తప్పకుండా స్పష్టమైన భావజాలంతో నడపించడం ఆమె రచనాశక్తిని స్పష్టమైన వైఖరిని తెలియజేస్తుంది.


Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.117
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

"మేం అస్పృశ్యులం... కానీ మా కాలితో తొక్కి, మా చేతులతో విత్తి, మేం పండించినవి, మీరు తింటారు. వాటికి అంటు లేదూ, రాదు! ఎందుకంటే అవి మీ సొంత ఆస్తిగా మారిపోతాయి గదా! పుట్ల పుట్లగా పంటను పోగేసుకుని మీరు సమృద్ధి పథంలో నడుస్తారు. మీ పిల్లలు విశ్వాసంతో ధైర్యంతో, సమాజంలో తలెత్తుకు తిరుగుతారు. సమాజాన్ని శాసిస్తారు. కానీ మా పిల్లలకు మేమేమిస్తాం! అంటరానితనం, అపనమ్మకం, అవిశ్వాసం..... మాకేలేని ఆత్మవిశ్వాసాన్ని మేమెలా మా బిడ్డలకీయగలం!" అంటూ గ్రామంలో నిట్టనిలువునా చీలిన రెండు మానవ సమాజాల స్థితి గతులను, వాటి మూలాలపై విస్తరించిన ఆభిజాత్యాన్నీ, ఆత్మవిశ్వాస రాహిత్యాన్నీ అక్షరబద్ధం చేశారు. "శూద్రులు వున్నతజాతి లక్షణాలు అనుసరించరాదని నువ్వు ఆదేశించినట్టుగా ఇప్పుడు మేం వుండటం లేదు. మేం చదువుకుంటున్నాం.... ఉద్యోగాలు చేసుకుంటున్నాం... తెల్లగుడ్డలు వేసుకుంటున్నాం... అందుకేగదా ఎనిమిది మంది! ఎనిమిది మంది తలలు ఎగిరిపోయాయి. మా రక్తం మీ భూముల్లో పారించారు." అన్న మాటల్లో ఆగస్టు ఆరున జరిగిన అమానుష దాడితోపాటు, దాడివెనుక యుగాలపాటు కునారిల్లిన వెనుకబాటుతనంపై ఎన్నటికీ తలెత్తకుండా మోపిన ఉక్కుపాదపు వికటాట్టహాసం వినిపిస్తుంది.

మా ప్రశ్నలూ మా ఆత్మాభిమాన పోరాటం – మీకు తెలియాలంటే మీరూ పంచములుగా అస్పృశ్యులుగా పుట్టి తీరాలి. అప్పుడుగానీ మా కడుపుల్లో ఉన్న వృష్ణకాసారాలు మీ కర్థంకావు అంటూ దళితుల ఆజన్మ ఆక్రోశాన్ని తీవ్రస్వరంతో రచయిత్రి వినిపిస్తారు.

చదువుకుని ఉన్నత స్థానంలో ఉన్న దళితుల పట్ల కూడా చిన్న చూపు మారదనే అంశాన్ని కూడా ఈ నవల స్పృశిస్తుంది. "అది కుసంస్కారం కాదు సార్! అగ్రకుల అహంకారం... లేకపోతే ఈ జడ్జిమీద అలా నిందలు వేస్తారా? – నువు దళితుడివి... నువ్వు తీర్పు ఇస్తే మాకు న్యాయం జరగదు కనుక అన్యధా భావించక మీ అధికారం మాపై చూపక వేరే జడ్డి ద్వారా విచారణ జరిపించమని ఆయన చేతిలోనే పిటీషన్ పెడతారా?... ఆ మాటల్లో ఎంత వెక్కిరింత! ఎంత అవమానం!" అంటూ జూనియర్ లాయర్ చేత రచయిత్రి పలికించిన మాటలు మన దేశంలో కాలం ఎన్నో వ్యవస్థల్లో ఎన్నెన్నో మార్పులు తెచ్చినప్పటికీ కులం అనే అత్యంత దృఢమైన సామాజిక నిర్మాణాన్ని అణుమాత్రమైనా కదలించలేకపోయిందనే సత్యం పాఠకులకు బోధపడుతుంది.

"కోర్టుల్లో చట్టాల్లో వున్న లొసుగులను ఉపయోగించుకోవడంలో నిష్ణాతులు లాయర్లు. అన్యాయాలను అట్లా టాప్‌హోల్స్ ద్వారా గెలిపించుకోవడమే గానీ, చట్టం మీద నీతి నియమాలమీద


INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf
Cover Page
DOI: http://ijmer.in.doi./2023/12.9.117
www.ijmer.in

నిలబడి కేసు గెలిపించుకోగలిగే చేవ, దమ్మూ ఎంత మందికి వుందీ? అసలు చట్టపరిభాషలో న్యాయమే గెలిచి తీరాలన్న అంతర్మథనం ఎక్కడుందీ!" అంటారు రుక్మిణి. అత్యున్నత న్యాయవ్యవస్థలో విధిని నిర్వహిస్తూ ఆ వ్యవస్థపైనే అపనమ్మకాన్ని స్పష్టంగా ప్రకటించగల నేర్పు రచయిత్రి స్వేచ్ఛా దృక్పధాన్ని తెలియజేస్తుంది.

దేశవ్యాప్తంగా ఎన్నోచోట్ల దళితులపై హత్యలూ, అత్యాచారాలూ జరిగినా ఎక్కడా ఏ హైకోర్టులోనూ తీర్పులు సానుకూలంగా వచ్చిన దాఖలాలు లేవంటూ లక్షింపేట, కీలవేన్మణి, వేంపెంట మొదలైన కేసుల్ని సాధికారికంగా ఉటంకించారు. దళితోద్యమాలు పుట్టడానికి వెనుక జరిగిన యుగాల అమానవీయ, పైశాచిక యుద్ధకాండను వర్ణిస్తూ మనసున్న పాఠకుల కన్నుల్లో కన్నీటి చెలమల్ని సృష్టిస్తారు రచయిత్రి.

ఉత్తర దక్షిణ భారతావనిని కలిపే రైల్వేలైన్ అల్లూరుకు తూర్పుదిశగా రావడం, గ్యాంగ్‌మెన్ ఉద్యోగాల వల్ల ఆర్థికస్థితి కాస్త మెరుగుపడడం, మతబోధకుల ప్రజస్వామిక బోధనలు దళితులకు బ్రతుకుపట్ల ఆశనుకల్పిస్తే,  రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు తమపట్ల నమ్మకం కలిగిస్తే... తరాల తరబడి తరుముతున్న చీకటిలో చిరుదివ్వెలై వెలగాలనుకున్న దళితుల జీవితాలపై ఆగస్ట్ 6 ఘోరంగా తెగబడింది. "వేం ఎందుకు చదువుకున్నామో ప్రపంచం గురించి ఎందుకు తెలుసుకున్నామోనని చాలాసార్లు నేనూ మదపడుతూనే వున్నా. చదువుకున్నందుకు, ఆత్మాభిమానం కలిగివున్నందుకు, జీవితమంతా ఈ దిగులు కొండను మోసే భారం మాకెందుకు? కడుపునిండితే చాలని సంబరపడిపోతూ వెనుకటి  తరాల్లాగా మేమూ వుండిపోతే ఎంత బాగుండేదీ" – దాడి నుండి తప్పించుకున్న శేఖర్ బాబు మాటలు హృదయాలను కలచివేస్తే "అదేంటన్నా, అట్టా అంటావు మనం కష్టపడితే కష్టపడతాం. మన తరవాత వాళ్లన్నా మనుషులుగా బతుకుతారు.  మనకు చీమూ, నెత్తురూ మానాభిమానాలున్నాయని నిరూపించుకోవటానికి చచ్చిపోయినా ఫరవాలేదన్నా బతికామంటే బతికామనేది కూడా ఓ బతుకేనా! పదిరోజులు బతికినా మనిషిలాగా బతాకాలన్నా" అన్న విజయారావు మాటలు దళితుల అస్తిత్వ వేదనను, ప్రతిఘటనాసక్తిని తెలియజేస్తాయి.

సినిమాహాల్లో పొరబాటున సుందర్రావు కాలు ముందుసీట్లోని వీరారెడ్డికి తగిలిన పాపానికి సుందర్రావు తండ్రిని కుళ్ళబొడవడంతోపాటు సుందర్రావు పై ప్రాణాలు పోయేటంత దాడిచేశారు. అయినా వారికి కోపం తీరక చట్టవ్యతిరేకమైన సాంఘిక బహిష్కరణ విధించారు. అదుపు తప్పిన ఆభిజాత్యానికిది పరాకాష్ఠ. "అన్ని విధాల దళితులను బలహీనపరచి తమకాళ్ళ వద్దకు తెచ్చుకోవడమే


Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.117
www.ijmer.in

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf


అగ్రవర్ణపు వ్యూహం. శాంతి కమిటీకి రాయమని చెప్పటమే కాక, పోలీసు యంత్రాంగంతోనే నేరుగా చెప్పి సవాలు విసిరారంటే వాళ్ళ ధైర్యం! వాళ్ళ ఆలోచన ఎంతటి వనుకోవాలి?” అన్న దళితనేత కమలాకర్రావు మాటలు అగ్రకులాల దాడిని తట్టుకునే ఆర్థికశక్తి, సామాజిక దన్ను దళితులకు లేవన్న గత పోరాట అనుభవాలను జ్ఞప్తికి తెస్తాయి.

నిజనిర్ధారణ కమిటీ అల్లూరుకు వచ్చి అక్కడ నెలకొన్న తీవ్రపరిస్థితిని, అల్లూరు మరో కారంచేడు అవబోతోందన్న విషయాన్నీ పోలీసులకు చెబితే సాక్షాత్తూ డి.యస్పీనే “ఎవరి చేతుల్లోనూ ఏమీ వుండదు లాయరుగారూ! మాలాంటి వాళ్ళం చెయ్యగలిగేది ఎంతా!” అన్న మాటల్లో పోలీస్ వ్యవస్థ అగ్రకులాధిపత్య శక్తులకు కొమ్ముకాసే వ్యవస్థ తప్ప నిజమైన రక్షణ వ్యవస్థగా లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తారు రచయిత్రి. ఆగస్ట్ 6 దాడికేసులో సాక్ష్యం చెబుతూ వెంకటస్వామి – “మమ్మల్నెంత దిక్కులేని పక్షుల్ని చేశారీ పోలీసులు!... ఇట్టా వంటరిగా ఇళ్ల నుండి రక్షణ లేకుండా మైదానం మీదకు తోలేశారు. మమ్మల్ని మేం ఎట్లా కాపాడుకోగలం” అంటూ పోలీసుల హంతకులు కుమ్మక్కై ఎనిమిది నిండు ప్రాణాలను కత్తులకు, గొడ్డళ్ళకు బలిచేసి తుంగభద్ర నీటిలో కలిపేసిన రక్త చరిత్రను మన ముందుంచుతాడు. సాక్షులందరూ దాడిఘటనను కళ్ళకు కట్టించినా డిఫెన్స్ లాయర్ల అహేతు తర్క వితర్కాలను రుక్మిణి “ఐ.పి.సి. సెక్షన్ – ‘34’ ను న్యాయవ్యవస్థ సరిగ్గా మనస్సు పెట్టి వ్యాఖ్యానించని చోట – ఇటువంటి దాడీ, దొమ్మీలలో న్యాయం మరుగున పడిపోయి బాధితులకు అన్యాయం జరగనే జరుగుతుంది. ఇది మనస్సు పెట్టి వ్యాఖ్యానించక పోవడమనుకోవాలా? లేక ఆధిపత్య వర్గ, కుల కూడలి అనుకోవాలా? ఒక సమూహం పై మరొక సమూహం కుట్రపూరితంగా దాడి చేయడమే పెద్దనేరం. పిల్లీ, ఎలుకా న్యాయం చందంగా వ్యాఖ్యానించే న్యాయవ్యవస్థ అందుకు సహకరించే రాజ్యవ్యవస్థ ఎవరి పక్షి?” అంటూ సాటి మనుషుల ప్రాణాలకు కించిత్ విలువ చూపలేని కరుడుగట్టిన హృదయాలను ప్రశ్నిస్తారు రచయిత్రి.

దాడికి గురై బ్రతికి బయటపడ్డ వ్యక్తిగా విజయరావు స్వయంగా సాక్ష్యం చెప్పి ముద్దాయిలందరినీ గుర్తించడం ఢిఫెన్స్ లాయర్ల ప్రశ్నలకు దీటుగా జవాబు చెప్పడం దేశ నలుమూలలా విస్తరించిన చైతన్యశీలురైన దళితులకు ఉత్సాహాన్నిచ్చింది. యూనివర్శిటీ విద్యార్థులు సైతం ప్రత్యక్షంగా తమ సానుభూతిని ప్రకటించారు. అల్లూరు కేసులో ఇరవై ఒక్క మందికి జీవిత ఖైదు, ముప్పై అయిదు మందికి ఏడాది జైలు విధించారు. అయితే అల్లూరు యువకులకు ఈ పాక్షికన్యాయం సంతృప్తి నివ్వలేదు. Rearest of the rear caseగా నిరూపించాలనుకుని హైకోర్టులో అప్పీల్ చేశారు.

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :8.017(2023); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:12, ISSUE:9(4), September: 2023
Online Copy of Article Publication Available (2023 Issues)
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 2nd September 2023
Publication Date:30th September 2023
Publisher: Sucharitha Publication, India
Digital Certificate of Publication: www.ijmer.in/pdf/e-CertificateofPublication-IJMER.pdf

Cover Page

DOI: http://ijmer.in.doi./2023/12.9.117
www.ijmer.in

కానీ సమరసింహారెడ్డి వాక్చాతుర్యం, సత్‌సమితి పేరుతో మీటింగులు పెట్టడం, రాజకీయ పలుకుబడులు, త్రిదండుల దుష్టశిక్షణ శిష్టరక్షణ ప్రచారం వెరసి హైకోర్టులో కేసు వీగిపోయింది. ఇతర అన్ని దళితదాడుల కేసుల్లానే నిర్ద్వంద్వంగా కొట్టివేయబడింది. "అల్లూరుపల్లె అవమానంతో నిశ్శబ్ధమై పోయింది" అంటూ తన వేదనను వ్యక్తం చేస్తారు రచయిత్రి.

భారత సమాజంలో అత్యంత ప్రమాదకరమైన తిరోగమన అంశమయిన కులవ్యవస్థను ప్రధాన విషయంగా తీసుకుని కన్నీటి సంద్రమైన పీడిత పక్షాన నిలబడి అన్యాయానికి కారణమైన సర్వవ్యవస్థలపై సత్యాగ్రహాన్ని ప్రకటించిన నవల నిషిధ. సమాజపు ప్రగతి కాముకులందరూ కులవర్గ వివక్షలనే సంకెళ్ళను తెంచుకుని సాటి మనిషిని మనిషిగా గుర్తించి మానవతకు పాదులు చేయమంటుంది నిషిధ. గొప్ప నైతికబలమే దన్నుగా వాస్తవిక సంఘటనలకు అక్షరరూపమిచ్చిన రచయిత్రి నల్లూరి రుక్మిణి అభినందనీయులు.